సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
శుక్రవారం । 24 । ఫిబ్రవరి । 2023

గరిష్టం/కనిష్టం
37.7°/11.9°

జిల్లాలో గురువారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండ వాతావరణం నెలకొంది. గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో గాలి వీచింది.

న్యూస్‌రీల్

రేపు జాబ్ మేళా



అనంతపురం టౌన్: ఏసీ పరికరాలు ఉత్పత్తి చేసే 'డైకిన్' సంస్థలో మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం ఈ నెల 25న స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. డిప్లొమా పూర్తి చేసి, 24 ఏళ్లలోపు వయస్సున్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులని 'డైకిన్' ప్రతినిధి శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.13 వేల జీతంతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తామని, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని శ్రీసిటీలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో రావాలన్నారు.

26న జిల్లా అండర్ -7 చెస్ పోటీలు



కదిరి అర్బన్: జిల్లా అండర్-07 ఓపెన్ బాలికల చెస్ చాంపియన్‌షిప్ - 2023 ఎంపికకు ఈ నెల 26న కదిరిలోని ఎన్‌జీఓ కాలనీలో ఉన్న సిసిరా ప్లే స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ ఇన్‌చార్జ్ నాగార్జున కర్ణాటకమ్ ఓ ప్రకటనలో తెలిపారు. రెండు విభాగాల్లోనూ టాప్ 2 క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్-09 ఓపెన్, బాలికల చెస్ చాంపియన్ షిప్ - 2023 పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. జనవరి 1 2014 తర్వాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. రూ.200 ప్రవేశ రుసుం చెల్లించి ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9581250684 సంప్రదించాలన్నారు.

స్ట్రాంగ్ రూముల ఏర్పాటు



పుట్టపర్తి అర్బన్: జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ , స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బసంత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పుట్టపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని , రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇదే పాఠశాలలోని స్పోర్ట్స్ రూమును ఇంటర్ మీడియట్ స్ట్రాంగ్ రూముగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పుట్టపర్తికి చేరుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి

ప్రశాంతి నిలయం: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద సత్యసాయి మహాసమాధి దర్శనార్థం పుట్టపర్తికి చేరుకున్నారు. ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన ఆమె గురువారం రాత్రి పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకున్నారు. ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహం వద్ద అధికారులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకోనున్నారు.





వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

బ్రహ్మరథంపై ఊరేగుతున్న సిద్ధేశ్వరుడు

- వైభవంగా సిద్ధేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం
- భక్తులతో కిటకిటలాడిన హేమావతి

హర హర మహాదేవ

హేమావతి (అమరాపురం): హర హర మహాదేవ.. శంభో శంకర.. సిద్ధేశ్వర మహారాజ్‌కీ జై అన్న భక్తుల జయజయ ధ్వానాల మధ్య సిద్ధేశ్వరుని బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. హేమావతి హెంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి బ్రహ్మ రథోత్సవాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పూలమాలలో అలంకరించి మేళతాళాల మధ్య రథంపై కొలువుదీర్చారు. ప్రత్యేక పూజల అనంతరం అశేష భక్తజన సమూహం మధ్య ఓం నమః శివాయా... సిద్ధేశ్వరస్వామి మహారాజ్‌కీ జై .. అంటూ భక్తులు రథోత్సవాన్ని ముందుకులాగారు. ఈ సందర్భంగా అరటిపండు, బెల్లం, కొబ్బరికాయ, పూలు, మిరియాలు తదితర వాటిని రథంపైకి విసిరి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కర్ణాటక నుంచి వచ్చిన గురువులు చేసిన వీరగాసే నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలిరావడంతో హేమావతి గ్రామం కిటకిటలాడింది. తినుబండారాల దుకాణాలు, ఆటవస్తువుల అంగళ్లు కిక్కిరిసిపోయాయి. ఆలయ, కమిటీ చైర్మన్ మంజునాథ, ఈఓ నాగేంద్రప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా బ్రహ్మరథోత్సవం నిర్వహించారు. సీఐ సురేష్‌కుమార్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అమెరికాలో స్థిరపడిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం చేశారు.

పచ్చ రాతలపై కన్నెర్ర

- ఈనాడు పత్రిక రోత రాతలపై జిల్లా వ్యాప్తంగా నిరసన
- కట్టుకథనాలపై వైఎస్సార్‌సీపీ నాయకుల ధ్వజం

టీడీపీ నేత పట్టాభిని కొట్టనే లేదని పోలీసులు కోర్టులో చెప్పారు. దాన్ని వైద్యాధికారులు సైతం ధ్రువీకరించారు. అయితే పట్టాభిని కొట్టారంటూ ఈనాడు పత్రికలో విషపు రాతలు రాసేశారు. సోషల్ మీడియాలో అబద్ధాలన్నీ తేటతెల్లమవడంతో తేరుకుని తప్పైపోయిందంటూ నాలుక్కరచుకున్నారు. ఈనాడులో రామోజీరావు రాయిస్తున్న దుర్మార్గపు రాతలపై గురువారం జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు భగ్గుమన్నాయి.



హిందూపురం: ఈనాడు పేపర్లను తగలబెడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

హిందూపురం: ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఈనాడు ప్రతులను దహనం చేశారు. తప్పుడు వార్తలు, కట్టుకథలు పదే పదే ప్రచారం చేసి వాటిని నిజమని ప్రజలను నమ్మించడానికి ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు చేస్తున్న దుర్మాగపు ఆలోచనలు మానుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లాలు విమర్శించారు. సీఎం జగన్ పరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను భాగస్వామ్యం చేస్తూ అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతుండటాన్ని జీర్ణించుకోలేకనే ఈనాడు, ఆంధ్రజ్యోతి మొదటిపేజీలో పతాక శీర్షికలను ప్రచురిస్తూ గ్లోబెల్ ప్రచారాన్ని చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పతనమైపోతే తమకు భవిష్యత్తు లేదనే కుట్రలకు తెరతీశాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున, ముస్తక్, ఆయూబ్, చిన్నమ్మ, నాగేంద్రమ్మ, సోమశేఖర్‌రెడ్డి, ఇలియాజ్, చంద్, పురుషోత్తంరెడ్డి, దిలీప్, లతీఫ్‌షేట్, శివ, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు దిష్టి బొమ్మదహనం

ఈనాడు తప్పుడు వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ ఆదేశాలమేరకు స్థానిక అంబేడ్కర్‌సర్కిల్ వద్ద గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకులు ఈనాడు రామోజీరావు దిష్టిబొమ్మతో పాటు పత్రికలను దహనం చేసి ఈనాడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలను ఓర్వలేక ఈనాడు, ఆంధ్రజ్యోతి మీడియాలు తప్పుడు కథనాలు రాస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. పట్టాభిని పోలీసులు కొట్టారని పాత ఫొటోలను పతాక శీర్షికలో ప్రచురించడంతో వారి మోసం బయటపడి భంగపడ్డారన్నారు. ఎలాగైనా టీడీపీని అధికారంలోకి తేవాలన్నదే వారి దురుద్దేశమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఫజులూరు రెహమాన్, డాక్టర్ బాషా, మింటు, శ్రీనివాసులు, షేక్షావలి, చంటి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: ముఖ్యమంత్రి జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులపై తప్పుడు కథనాలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఈనాడు అధినేత రామోజీరావు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలో ఈనాడు పత్రిక ప్రతులకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు. ప్రజలు ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలను నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నాగరాజు యాదవ్, జనార్దన్‌రెడ్డి,బాబేనాయక్, బీసీ సెల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: ఈనాడు అధినేత రామోజీరావు కావాలనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు ప్రచురిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఈనాడు పత్రికలను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ నీలావతి, నాయకులు తిప్పన్న, నిస్సార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరు: ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



హిందూపురం: రామోజీరావు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

'ఈనాడు'ను బహిష్కరించాలి

మడకశిర: రాష్ట్ర ప్రజలు ఈనాడు దినపత్రికను బహిష్కరించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనాడు పత్రిక రాష్ట్రానికి శనిలా మారిందని విమర్శించారు. తప్పుడు వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఈనాడు పత్రికను బ్యాన్ చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై వ్యక్తిగత కక్ష పెంచుకుని తప్పుడు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. గన్నవరం ఘటనపై అబద్ధపు వార్తలు రాసి ఈనాడు పత్రిక ప్రజల్లో చులకనైందని తెలిపారు. ఈనాడు అధినేత రామోజీరావు ఎల్లో జర్నలిజాన్ని మానుకోవాలని, లేకపోతే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

ముగిసిన నామినేషన్ ఘట్టం

- చివరి రోజున 47 సెట్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

అనంతపురం అర్బన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, అనంతపురం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 16న ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. చివరి రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 33 సెట్లు నామినేషన్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 12 సెట్లు నామినేషన్లు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి 2 సెట్లు నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజున స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎస్.మంగమ్మ ఒక సెట్టు వేశారు. యాడికి మండలం కొత్తపల్లికి చెందిన వేలూరు రంగయ్య ఆఖరు నిమిషంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీకి 94, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 29, స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి 4 మొత్తం 127 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నిర్వహిస్తారు. నామినేషన్ ఉపసంహరణకు ఈనెల 27వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

నామినేషన్ సెట్ల దాఖలు ఇలా...

తేదీ	పట్టభద్రులు	ఉపాధ్యాయ	స్థానిక సంస్థలు
16	1	1	0
17	5	1	0
20	6	1	0
21	16	3	0
22	33	11	2
23	33	12	2
మొత్తం	94	29	4

భూరీసర్వే పూర్తి చేస్తాం



మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి అర్బన్: ఏప్రిల్ 15 నాటికి జిల్లాలో మొదటి , రెండో విడత భూ రీసర్వేను పూర్తి చేస్తామని కలెక్టర్ బసంత్‌కుమార్ సీసీఎల్‌ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి. సాయి ప్రసాద్‌కు తెలిపారు. గురువారం విజయవాడ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే, మ్యూటేషన్స్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద 26 గ్రామాలు, రెండో విడత కింద 29 గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏప్రిల్ 15 నాటికి భూ రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా ప్రజా రవాణా అధికారికి అవార్డు ప్రదానం



ఆర్టీసీ ఎండీతో ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రజా రవాణా అధికారి మధుసూదన్

కదిరి అర్బన్: శ్రీసత్యసాయి జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్‌కు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అవార్డు అందజేశారు. గురువారం విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో కడప జోన్ ఈడీ గోపీనాథ్‌రెడ్డి, ఇడీ ఆపరేషన్స్ బ్రహ్మానందరెడ్డి సమక్షంలో ఈ అవార్డును ఎండీ ప్రదానం చేశారు. శ్రావణ, కార్తీక, మాఘ మాసాల్లో స్పెషల్ బస్సులు నడపడంలో రాష్ట్రంలోనే జిల్లాను ముందు వరుసలో నిలబెట్టారని కొనియాడారు.అవార్డు రావడం పట్ల కదిరి డిపో మేనేజర్ మైనోద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్, హరిత, రామక్రిష్ణతో పాటు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

ధర్మవరం - గుత్తి మధ్య రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్

- రూ.636.38 కోట్లతో 90 కి.మీ డబ్లింగ్, విద్యుద్దీకరణ పూర్తి
- పెరగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం



ధర్మవరం-గుత్తి మధ్య పూర్తయిన డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులు

గుంతకల్లు: రైల్వే అభివృద్ధిలో మరో కీలక ఘట్టం పూర్తయింది. గుంతకల్లు డివిజన్‌లోని ధర్మవరం - గుత్తి రైలు మార్గంలోని కీలకమైన 90 కి.మీ డబుల్‌లైన్‌తో సహా విద్యుద్దీకరణ పనులు పూర్తయింది. ఇందులో భాగంగానే రైళ్ల రాకపోకలకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్.రాకేష్ తెలిపారు. ఈ రైలు మార్గం పూర్తి కావడంతో దక్షిణ భారతదేశం రాష్ట్రాలకు ఒక ప్రవేశ ద్వారంగా పని చేస్తుందన్నారు. ఈ రైలు మార్గం రెండు తెలుగు రాష్ట్రాలకు, కర్ణాటక రాజధాని బెంగుళూరుతో పాటు అవతలి ప్రాంతానికి అనుసంధానించడంలో కీలకం కానుంది.

రూ.636.38 కోట్ల పనులు పూర్తి

ధర్మవరం-గుత్తి మధ్య డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులను 2017 సంవత్సరంలో ప్రారంభించారు. మొత్తం 90 కి.మీల రైలు మార్గం పనులకు రూ.636.38 కోట్లు కేటాయించారు. ఈ పనులను రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ సంస్థ(రైట్స్)కు అప్పగించారు. దీంతో రైట్స్ సంస్థ దశవారీగా పనులు చేపట్టి తొలిత ఈ మార్గంలోని కల్లూరు-గార్లదిన్నె మధ్య 13 కి.మీల దూరం డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులను 2019లో పూర్తిచేశారు. అనంతరం చిగిచెర్ల-జంగాలపల్లి మధ్య 11 కి.మీలను జూన్ 2020లోను, గార్లదిన్నె-తాటిచెర్ల మధ్య 9 కి.మీలను నవంబర్ 2020లో పూర్తి చేశారు. అలాగే 2021 అక్టోబర్‌లో కల్లూరు-గుత్తి మధ్య 27 కి.మీ, అదేవిధంగా 2022 ఆగస్టు నెలలో తాటిచెర్ల-జంగాలపల్లి మధ్య 19 కి.మీ రైలు మార్గం పనులు పూర్తి చేశారు. చివరగా చిగిచెర్ల-ధర్మవరం మధ్య 11 కి.మీల మొత్తం పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో పూర్తిచేశారు. దీంతో మొత్తం 90 కి.మీల డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులు పూర్తయిగా అందుబాటులోకి వచ్చాయి. ఇటీవలే డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డితో పాటు జోనల్ అధికారులు చిగిచెర్ల-ధర్మవరం మధ్య పూర్తయిన పనులను పరిశీలించి రైళ్ల రాకపోకలు సాగించేందుకు అనుమతి కోరుతూ ఎస్‌సీఆర్ రైల్వే జీఎంకు విజ్ఞప్తి చేశారు. గురువారం నుంచి 90 కి.మీ మధ్య రాకపోకలకు రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్ రాకపోకలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్.రాకేష్ పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా నైరుతి రైల్వే పరిధిలోని ధర్మవరం-బెంగళూరు డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ మార్గంలో దశల వారీగా కొన్ని సెక్షన్‌లలో పనులు పూర్తి చేయడం జరిగిదని, మిగిలిన పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తారన్నారు.

పెరగనున్న రైళ్ల వేగం

ధర్మవరం-గుత్తి మధ్య 90 కి.మీ రైలు మార్గం ప్రాజెక్టు పూర్తికావడంతో రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని పెరగడంతో పాటు రద్దీ కూడా తగ్గనుంది. అంతేకాకుండా బెంగళూరు, ఆ తర్వాత సేషన్లకు ఎక్కువ సంఖ్యలో ప్యాసింజర్, గూడ్స్ రైళ్లను నడపడానికి ఎంతో దోహదపడనుంది. ముఖ్యంగా రైళ్ల సగటు వేగాన్ని మరింత పెంచడంలో సహాయపడనుంది. రైలు కనెక్టివిటీ అభివృద్ధితో అనంతపురం, కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రజలకు విజయవాడ, విశాఖపట్నం రాజధానులకు రాకపోకలు పెరగడంతో పాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో విజయవంతమైన అధికారులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్, డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులను అభినందించారు.

క్లుప్తంగా

వివాహిత బలవన్మరణం

హిందూపురం: అనారోగ్య పరిస్థితులను తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... హిందూపురంలోని ముదిరెడ్డిపల్లిలో నివాసముంటున్న వెంకట్రాముడు, లక్ష్మీదేవి (38) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. మగ్గం పనులతో జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీదేవి ఉన్నఫళంగా ఇంటి నుంచి వెళ్లిపోయేది. కుటుంబసభ్యులు చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆలయానికి వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి బయటకు వచ్చిన ఆమె ముదిరెడ్డిపల్లి శివారులోని ఆలయం వద్ద చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఏపీఆర్‌జేసీలో మండల మేజిస్ట్రేట్ విచారణ



ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపాల్‌ను విచారణ చేస్తున్న మండల మేజిస్ట్రేట్ సౌజన్యలక్ష్మి

పరిగి: మండలంలోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో కులం పేరుతో బోధనా సిబ్బంది దూషణలకు పాల్పడిన అంశంపై మండల మెజిస్ట్రేట్ హోదాలో తహసీల్దార్ సౌజన్యలక్ష్మి గురువారం విచారణ చేపట్టారు. ఎస్‌ఐ నరేంద్ర, ఎంఈఓ లక్ష్మీదేవితో కలసి కళాశాలకు చేరుకుని ప్రిన్సిపాల్ సమక్షంలో ఫిర్యాదుదారులను, బాధ్యులను విచారణ చేశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారుల అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

జ్యోతుల మహోత్సవం



ఆలయం వద్ద భక్తుల సందడి



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న పోతలయ్య స్వామి

కనగానపల్లి: పోతలయ్య స్వామి జాతరలో భాగంగా కనగానపల్లి మండలం దాదులూరు గురువారం జనసంద్రమైంది. ఈ సందర్భంగా ఆలయంలోని పోతలయ్య, చెన్నకేశవస్వాములను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మేకపోతులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పన్నేరపు బండ్లను ఆలయం చుట్టూ తిప్పారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్‌ఐలు, 33 మంది ఏఎస్‌ఐలు, 43 మంది కానిస్టేబుళ్లు, ఆరుగురు మహిళా పోలీసులు, 32 మంది హోంగార్డులు బందోబస్తు నిర్వహించారు.

నేడు గావుల ఉత్సవం

కాగా, దాదులూరు పోతలయ్యస్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన గావుల మహోత్సవాన్ని శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ పాలక మండలి చైర్మన్ రామలింగారెడ్డి గురువారం తెలిపారు.

విద్యార్థి అదృశ్యం



పవన్‌కుమార్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: స్థానిక 9వ వార్డు చిన్నూరుకు చెందిన వీరారెడ్డి కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి మూడు రోజులుగా కనిపించడం లేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో గురువారం కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. నాగలూరు వద్ద ఉన్న పీసీఎంఆర్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పవన్‌కుమార్‌రెడ్డి ఈ నెల 20న స్కూల్‌కు వెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద తల్లిదండ్రులు గాలించినా ఫలితం లేకపోయింది. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

- ట్రాయ్ ఏపీ, తెలంగాణ సర్కిల్ ప్రతినిధి చిట్టిబాబు



మాట్లాడుతున్న చిట్టిబాబు

అనంతపురం సిటీ: బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ట్రాయ్ ఏపీ, తెలంగాణ సర్కిల్ ప్రతినిధి చిట్టిబాబు పేర్కొన్నారు. అనంతపురంలోని వేమన భవన్‌లో ఉమ్మడి జిల్లా బీఎస్‌ఎన్‌ఎల్ జనరల్ మేనేజర్ ముజీబ్ పాషా అధ్యక్షతన గురువారం నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి నాణ్యమైన సేవలందించేందుకు తాము శ్రమిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని జీఎం ముజీబ్‌పాషా భరోసానిచ్చారు. అనంతరం రెండు జిల్లాల నుంచి వచ్చిన వినియోగదారులు, బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు పలు సందేహాలు, సమస్యలను నివేదించారు. అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీనిచ్చారు. ఏజీఎం బాలాజీ, డీఈ గోపాల్, ఐఎఫ్ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మద్దతుగా ఉపాధ్యాయులు

- ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

తాడిపత్రి టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ఉపాధ్యాయులు సంతృప్తిగా ఉన్నారని, ఈ క్రమంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం శుభపరిణామంటూ ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం తాడిపత్రిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలను సందర్శించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులను అభ్యర్థించారు. ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు కొందరు ప్రయత్నిస్తుండడాన్ని తప్పుబట్టారు. ఆమె వెంట ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి సంబంధించిన కో–ఆర్డినేటర్ చెన్నకేశవరెడ్డి, ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ సభ్యులు బాబయ్య, ఆంజనేయులు, నాగవీరారెడ్డి, నాగేంద్ర రెడ్డి, గంగాదేవిపల్లి సర్పంచ్ హనుమంతరెడ్డి తదితరులున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కల్పలతారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

గాడిదల సంరక్షణకు చర్యలు

- పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ స్వామి

బుక్కరాయసముద్రం: అంతరించి పోతున్న జంతువుల జాబితాలో చేరిన గాడిదల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (విజయవాడ) డాక్టర్ స్వామి పిలుపునిచ్చారు. గాడిదల సంరక్షణపై బీకేఎస్ మండలం రెడ్డిపల్లి ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సుకు న్యూఢిల్లీలోని బ్రూక్ ఇండియా ఆఫ్ హాస్పిటల్ వైద్య బృందంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అనిమల్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్లు, జిల్లా సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ అనిమల్ (ఎస్‌పీసీఏ) మెంబర్స్, మెంబర్స్ అనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోనూ గాడిదల సంతతి కనుమరుగయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం రజక వృత్తిదారులకే కాకుండా సరుకు రవాణాలోనూ గాడిదలు ప్రముఖ పాత్ర వహించాయని గుర్తు చేశారు. మార్కెట్‌లో గాడిద పాలుకు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. వివిధ రకాల మందుల తయారీలో వినియోగించే ఈ పాలు లీటర్ రూ.2,500తో అమ్ముడు పోతున్నట్లు తెలుస్తోందన్నారు. గాడిదల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిన నేపథ్యంలో వాటి సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన వైద్యాధికారులు డాక్టర్ సరితానేగి, గౌరీషా భరద్వాజ్, డాక్టర్ ప్రియాపాండే, కర్నూలు డీపీహెచ్ఓ డాక్టర్ రామచంద్రయ్య, అనంతపురం డాక్టర్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రత్నకుమార్, జేడీ సీఈఓ భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు

రొద్దం: మండలంలోని బీదానిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గోపాల్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన టీడీపీ సర్పంచ్ మంజునాథ్ బంధువులు బాలాజీ, నాగరాజు దాడిచేశారు. దీనిపై బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆక్రమణకు గురైన గ్రామ కంఠం స్థలం విషయంగా గ్రామస్తులతో సంతకాలు సేకరించి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం కావడంతో కక్ష కట్టి తనపై దాడి చేశారని పేర్కొన్నారు. కాగా, గ్రామ కంఠం స్థలంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలంటూ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ నాగస్వామి తెలిపారు.

పరిటాల కుటుంబం నుంచి ప్రాణహాని ఉంది

- చెరుకూరి వెంకట్రాముడు



మాట్లాడుతున్న చెరుకూరి వెంకట్రాముడు

అనంతపురం టవర్‌క్లాక్: తనకు పరిటాల కుటుంబం నుంచి ప్రాణహాని ఉందని ధర్మవరంలోని లోనుకోటకు చెందిన చెరుకూరి వెంకట్రాముడు వాపోయాడు. గురువారం అనంతపురంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తాత పేరుపై అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లిలో సర్వే నంబర్ 141–2లో 9.81 ఎకరాల భూమి ఉందన్నారు. ఇందులో 3.27 ఎకరాల భూమి తన వాటాకు రాగా, 1.63 ఎకరాల భూమిని ఇతరులకు విక్రయించినట్లు తెలిపారు. మిగిలిన భూమిలో నుంచి ఎకరా పొలాన్ని పరిటాల సునీత ఆక్రమించిందన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే భూమిని వారి పేరుపై రాయాలని, లేకపోతే చంపుతామంటూ బెదిరించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సునీత అనుచరులు దాదా ఖలందర్, చింతలపల్లి మహేష్‌నాయుడు, ఎల్.నారాయణచౌదరి, లిక్కర్ సుధాకర్ నాయుడు ప్రోద్బలంతో కుంటిమద్ది అక్కులప్ప అనుచరులతో వచ్చి తనను కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. భూమిని వారు కోరుకున్నట్లుగా రాసిస్తానని చెప్పిన తర్వాత ప్రాణాలతో వదిలారని, ఘటనకు సంబంధించి అనంతపురంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పరిటాల సునీత కబ్జా చేసిన తన భూమిని తిరిగి స్వాధీనం చేయడంతో పాటు ఆ కుటుంబం నుంచి తనకు రక్షణ కల్పించాలని ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవం.. చంద్రమౌళీశ్వరుడి సంబరం

- నేటి నుంచి ఉరవకొండ గవిమఠం బ్రహ్మోత్సవాలు
- మార్చి 1న బ్రహ్మరథోత్సవం



విశేష పూజలందుకుంటున్న మరకతలింగం

ఉరవకొండ: ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న కర్ణాటకకు తలమానికంగా ఉన్న ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శుక్రవారం వేకువజామున ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి, కంకణధారణతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. 25న నాగాభరణ ఉత్సవం, 26న నెమలి వాహనోత్సవం, 27న గవిమఠం పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి అడ్డపల్లకీ ఉత్సవం, 28న మహాగణారాధన, బసవేశ్వర వాహనోత్సవం, మార్చి 1న బ్రహ్మరథోత్సవం, 2న లంకాదహనం, 3న అశ్వవాహన సేవలు, వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. కాగా, గవిమఠం మొదటి పీఠాధిపతులు కరిబసవస్వామి శైవమత ప్రచారంలో దేశ సంచారం చేస్తూ వివిధ ప్రాంతాల్లో దాదాపు 770 ఉప మఠాలను నెలకొల్పారు. వీటి పరిధిలో రూ.కోట్లు విలువ చేసే మాన్యాలు, భవనాలు ఉన్నాయి. ఉరవకొండలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రి, ఎస్‌కెఆర్‌సీ క్లబ్‌కు గవిమఠం ఉచితంగా స్థలాన్ని వితరణ చేసింది.

ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



బ్రహ్మోత్సవాలు జరిగే వారం రోజుల పాటు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్నీ సౌకర్యాలు కల్పించాం. మఠం ప్రాంగణం మొత్తం చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. వివిధ శాఖల అధికారుల సహకారంతో తాగునీరు, భోజన వసతి కల్పించాం.

– చిట్టెమ్మ, మఠం సహాయ కమిషనర్

యూనియన్ బ్యాంక్ / Union Bank of India

నంద్యాల బ్రాంచ్ (03791)
3-282, బైర్మాల్ స్ట్రీట్, నంద్యాల, కర్నూలు జిల్లా. ☎ 08514-242933
Email: ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజ్ చేసిన / ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినందున, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **తేదీ.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు** విక్రయించబడును. ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ అనంత పీవీసీ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున డైరెక్టర్స్ పేర్లు: శ్రీమతి యస్.సుజల & శ్రీమతి యస్.అరవిందరాణి, సర్వే నెం.26, యన్‌హెచ్-44, బెంగుళూరు రోడ్డు, హంపాపురం గ్రామము, రాప్తాడు మండలం, అనంతపురం జిల్లా-515721. కార్పొరేట్ గ్యారంటార్: 1) మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున డైరెక్టర్స్ పేర్లు: శ్రీమతి యస్.పార్వతి & శ్రీమతి యస్.సుజల, ఫ్లాట్ నెం.188, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073. గ్యారంటార్స్: 1) శ్రీమతి యస్.సుజల, భర్త: శ్రీ సజ్జల శ్రీధర్ రెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 2) శ్రీమతి యస్.అరవిందరాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్‌కుమార్ శాస్త్రి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 3) శ్రీ యస్.శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ యస్.వి.లక్ష్మీరెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 4) శ్రీమతి యస్.పార్వతి, భర్త: శ్రీ యస్.పెద్ద ఎరికలరెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 5) శ్రీ యస్.వి.లక్ష్మీరెడ్డి, తండ్రి: శ్రీ యస్.బాలిరెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 6) శ్రీ కె.వీరారెడ్డి, తండ్రి: శ్రీ కె.నారాయణరెడ్డి, ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. 7) శ్రీమతి యస్.తులసి, భర్త: శ్రీ యస్.వి.లక్ష్మీరెడ్డి, ఇంటి నెం.30-726/డి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501.

ఆస్తుల వివరములు	రిజర్వుధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
ఆస్తి నెం.1: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం తాలూకా, రాప్తాడు మండలం, హంపాపురం గ్రామము, యన్‌హెచ్-44, సర్వే నెం.26/2 నందు మెస్సర్స్ అనంత పీవీసీ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల య॥ 7-30 సెం॥ విస్తీర్ణము గల ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 36,732 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : తిమ్మప్ప యొక్క స్థలము; పడమర : యమ్.వెంకటప్ప & నాగప్ప యొక్క స్థలము; ఉత్తరం : తిమ్మప్ప యొక్క స్థలము; దక్షిణం : నేషనల్ హైవే 7 బైపాస్ రోడ్డు.	రిజర్వుధర : రూ.7,28,30,000/- (అక్షరాల ఏడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.72,83,000/- బిడ్ పెంపుదల : రూ.5,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.2: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం తాలూకా, రాప్తాడు మండలం, హంపాపురం గ్రామము, సర్వే నెం.26, ప్రస్తుత సర్వే నెం.26/3, పాత సర్వే నెం.26-4బి నందు శ్రీ యస్.శ్రీధర్‌రెడ్డి పేరునగల య॥ 1-00 సెం॥ విస్తీర్ణము గల ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 17,363 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : అదే సర్వే నెం.లో మోదుపల్లి నాగప్ప మరియు ఇతరుల యొక్క స్థలము; పడమర : బెంగుళూరు టు హైదరాబాద్ యన్‌హెచ్ 7 రోడ్డు; ఉత్తరం : మోనార్క్ పైప్స్ కం లిమిటెడ్ యొక్క స్థలము; దక్షిణం : అదే సర్వే నెం.లో వెంకటప్ప యొక్క స్థలము.	రిజర్వుధర : రూ.1,57,50,000/- (అక్షరాల ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.15,75,000/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.3: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, (ఏ.పి.), నంద్యాల టౌన్, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఫట్టెలనగర్ ఏరియా, స్ట్రీట్ నెం.30, డోర్ నెం.30/638ఎ & 30/638బి, సర్వే నెం.335 పైకి నందు శ్రీమతి వేమూరి అరవిందరాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్ కుమార్ శాస్త్రికి చెందిన 931.95 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో 7101.00 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : రాస్తా; పడమర : స్టీల్ కంపెనీ యొక్క స్థలము; ఉత్తరం : లక్ష్మీకాంత్ యొక్క స్థలము; దక్షిణం : యస్.సుజల యొక్క స్థలము.	రిజర్వుధర : రూ.1,54,55,000/- (అక్షరాల ఒక కోటి యాభై నాలుగు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.15,45,500/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.4: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, బొమ్మలసత్రం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డోర్ నెం.30/106, సర్వే నెం.568 నందు శ్రీ కంపర్ల వీరారెడ్డి, తండ్రి: శ్రీ కె.నారాయణరెడ్డి పేరునగల 1152.22 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.ఎఫ్6 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2728 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని (1364 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్, 1364 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్) భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : ప్రైవేట్ స్థలము; పడమర : ఎస్టేట్ రోడ్డు; ఉత్తరం : కర్నూలు-కడప రోడ్డు; దక్షిణం : షెడ్ నెం.ఎఫ్1.	రిజర్వుధర : రూ.2,45,80,000/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.24,58,000/- బిడ్ పెంపుదల : రూ.2,50,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.5: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డోర్ నెం.30/651-ఎ, సర్వే నెం.333 పార్ట్ నందు శ్రీ యస్.పి.వై.రెడ్డి యొక్క చట్టబద్ధవారసులు శ్రీమతి యస్.పార్వతి, శ్రీమతి యస్.సుజల & శ్రీమతి యస్.అరవిందరాణి పేరునగల 975.15 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.బి16 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 4200 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.బి9; పడమర : ప్రైవేట్ స్థలము; ఉత్తరం : ప్రైవేట్ స్థలము; దక్షిణం : 40 అ॥ వెడల్పుగల రోడ్డు.	రిజర్వుధర : రూ.1,48,18,000/- (అక్షరాల ఒక కోటి నలభై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.14,81,800/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.6: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సర్వే నెం.333 పార్ట్ నందు మెస్సర్స్ పి.పి.పి.ఇండస్ట్రీస్ తరపున యజమాని శ్రీమతి యస్.పార్వతి, భర్త: లేటు శ్రీ యస్.పి.వై.రెడ్డి పేరునగల 4905.12 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.బి13, బి14 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2100 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.బి11 & బి12; పడమర : ప్లాట్ నెం.సి2 & సి3; ఉత్తరం : ప్లాట్ నెం.బి15; దక్షిణం : 40 అ॥ వెడల్పుగల రోడ్డు.	రిజర్వుధర : రూ.4,51,80,00/- (అక్షరాల నాలుగు కోట్ల యాభై ఒక్క లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.46,18,000/- బిడ్ పెంపుదల : రూ.5,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.7: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, మూలసాగరం ఏరియా, డోర్ నెం.30/726-డి4-4, సర్వే నెం.539/2 నందు శ్రీ సజ్జల వెంకట లక్ష్మి రెడ్డి, తండ్రి: శ్రీ బాలిరెడ్డి పేరునగల 556.6 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.38 & 39 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2666 చ॥అ॥ (1333 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ & 1333 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్) ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు : తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: సన్నపురెడ్డి పార్వతమ్మ యొక్క ఇల్లు; ఉత్తరం: మల్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి యొక్క ఇల్లు; దక్షిణం : చిన్నారెడ్డి మరియు ఇతరుల యొక్క ఇల్లు.	రిజర్వుధర : రూ.1,73,00,000/- (అక్షరాల ఒక కోటి డెబ్బై మూడు లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.17,30,000/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680

చెల్లించవలసిన బకాయి : రూ.14,59,45,673.80/- (అక్షరాల పద్నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల ఆరు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఎనభై పైసలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ–వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ–వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ–వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.

పైన పేర్కొన్న తేదీన ఇ–వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 22.02.2023, ప్రదేశము: నంద్యాల — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా